ఓటు ప్రాముఖ్యతను వివరిస్తున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలి

తహసీల్దార్ వెంకటేశ్వర్లు

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 22 : అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలని తహసీల్దార్ డీ వెంకటేశ్వర్లు అన్నారు. స్వీప్‌లో భాగంగా శుక్రవారం బూత్ లెవెల్ అవేర్‌నెస్ గ్రూప్ (బీఏజీ) కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలోని బీఎల్‌వోలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, స్వయం సహాయక సంఘాల గ్రూపులతోపాటు ఓటర్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోలిం గ్ బూత్‌లో ఏర్పాటు చే సిన అవగాహన సదస్సులో తహసీల్దార్ మాట్లాడారు. 18ఏళ్లు నిండిన వారు ఓటు హక్కును నమోదు చేసుకొని పార్లమెంట్ ఎన్నికల్లో వినియోగించుకోవాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ విజయకుమార్, ఎలక్షన్ డీటీ రాజేశ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఆర్ఐలు అర్జున్, రవీందర్, సీడీపీవో ఫ్లోరెన్స్ పాల్గొన్నారు.

శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు నిర్వహిస్తున్న సంఘం నాయకులు

ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి

నర్మెట, మార్చి 22 : కుమ్మరుల ఆరాధ్యుడు శాలివాహన చక్రవర్తి జయంతిని మండల కేంద్రంలో కుమ్మరుల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శాలివాహన చక్రవర్తి భారత దేశాన్ని సుభిక్షంగా పాలించాడని తెలిపారు. కార్యక్రమంలో కుమ్మరుల సంఘం మండల అధ్యక్షుడు కొన్నె తిరుపతి, నాయకులు కొన్నె సిద్ధులు, రాయారపు ఉపేందర్, కొన్నె చంద్రయ్య, గుడికందు లనరహరి, కొన్నె వెంకటయ్య, కొన్నె సాయిలు, ఆంజనేయులు, రాజు, ప్రసాద్, నాగరాజు, యాదగిరి, ఉప్పలయ్య, రాజారాం, తిరుపతి, ఆగయ్య పాల్గొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే సీసీఎస్ కో ఆప్షన్ సభ్యుడిగా రాఘవేందర్

కాజీపేట, మార్చి 22 : దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ కో-ఆపరేటీవ్ క్రెడిట్ సొసైటీ బోర్డు, కో-ఆప్షన్ సభ్యుడిగా కాజీపేటకు చెందిన రైల్వే సీసీఎస్ డైరెక్టర్ దేవులపల్లి రాఘవేందర్‌ను నియమించారు. సికింద్రాబాద్‌లోని రైల్వే సీసీఎస్ కేంద్ర కార్యాలయంలో జరిగిన డైరెక్టర్ల బోర్డు సర్వసభ్య సమావేశంలో రాఘవేందర్‌ను కో-ఆప్షన్ సభ్యుడిగా దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు, జోనల్ అధ్యక్షుడు కాలువ శ్రీనివాస్ ఎన్నుకున్నారు.

యువకుడిపై కేసు

పోచమ్మమైదాన్, మార్చి 22: కానిస్టేబుల్‌ను రాయితో కొట్టిన ఘటనలో మట్టెవాడ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదు చేశారు. సీఐ తుమ్మ గోపి కథనం ప్రకారం.. రంగంపేటకు చెందిన నాని చికిత్స కోసం వచ్చిన మహిళలపై ఎంజీఎం సెంటర్‌లో అసభ్యకరంగా ప్రవర్తించాడు. పెట్రోలింగ్‌లో ఉన్న ఎస్సీఎఫ్ కానిస్టేబుల్ కమలాకర్ అడ్డుకోగా నాని అతడిపై రాయితో దాడి చేశాడు. కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు నానిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

జిల్లా సహాయ ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్

స్వీప్ అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా సహాయ ఎన్నికల అధికారి పింకేశ్ కుమార్

జనగామ చౌరస్తా, మార్చి 22: అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా సహాయ ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ అన్నారు. శుక్రవారం జనగామ రైల్వే స్టేషన్ సమీపంలో ని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పింకేశ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైందని అన్నారు. అది కేవలం హక్కు మాత్రమే కాదని, బాధ్య త కూడా అన్నారు. ఓటు వేయకపోతే పాలకులను ప్ర శ్నించే హక్కు కోల్పోతామని తెలిపారు. ఓటింగ్ శాతం పెంచడమే స్వీప్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. బీఎల్వోలు ఓటు ప్రాముఖ్యతపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. మృతి చెందిన, డబుల్ ఎంట్రీ ఓట్లను గుర్తించి నమూనా జాబితా నుంచి తొలగించాలని ఆదేశించారు. అనంతరం బీఎల్వోలు, ఓటర్లతో సహాయ ఎన్నికల అధికారి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అంతకు ముందు స్వీప్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కలిసి ఓటు హక్కు వినియోగంపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి వినోద్‌కుమార్, ఆర్డీవో కొమురయ్య, డీఈవో రాము, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ వెంకన్న, డీటీ జగన్, బీఎల్వోలు పాల్గొన్నారు. అదేవిధంగా జనగామలోని బాల సదనాన్ని అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ తనిఖీ చేశారు. రికార్డులతోపాటు పిల్లలకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంట గది, భోజనశాల, బాత్రూమ్, వసతి గృహం, అధ్యయన గదిని పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, మెడికల్ ఆఫీసర్, సైకాలజిస్ట్, ఎన్జీవో ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ తనిఖీ

నర్మెట: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీని అడిషనల్ కలెక్టర్ పింకేశ్‌కుమార్ గురువారం తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు. గ్రామంలో నీటిని సరఫరా చేసేందుకు ఎన్ని బోర్లు ఉన్నాయి?, మిషన్ భగీరథ నీరు సరిపోతుందా.. అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీటి సమస్య ఎదురుకాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీటి వృథాను అరికట్టాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో ఖాజానయీముద్దీన్, ఎంపీవో అరవింద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, సిబ్బంది ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అశోక్

ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

రఘునాథపల్లి మార్చి 22: విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగా లని సైకాలజిస్టు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికి పండ్ల అశోక్ అన్నారు. మండలంలోని ఖిలాషాపురంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రేరణ కార్యక్రమం నిర్వ హించారు. స్పెషల్ ఆఫీసర్ సునీత అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా అశోక్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, దీని పై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. చదివే పద్ధతులు, జ్ఞాపకశక్తి మెళకువలు, టెన్షన్‌ను అధిగమించే మార్గాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కృష్ణమూర్తి, బాలరాజు, పరమేశ్వర్, ఉపాధ్యాయులు ప్రభ, స్వప్న, రాజ్యలక్ష్మి, దేవి, శ్రీలత, వినోద పాల్గొన్నారు.

ఎండిన పంటలకూ నష్టపరిహారం ఇవ్వాలి

బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి

మాట్లాడుతున్న పల్లా సుందరరాంరెడ్డి

దేవరుప్పుల, మార్చి 22: ప్రభుత్వం ఎండిన పంటలకూ నష్ట పరిహారమివ్వాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి డిమాండ్ చేశాడు. సింగరాజుపల్లి పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ దేవరుప్పుల మండల వ్యాప్తంగా వందలాది ఎకరాల్లో వరి పంటకు సాగునీరందక ఎండిపోయిందన్నారు. సకాలంలో దేవాదుల నీటిని కాలువల్లోకి వదిలితే చెరువులు నిండేవని, భూగర్భ జలాలు పెరిగేవని ఆయన తెలిపారు. సాగునీరున్నా ప్రభుత్వం చేతకానితనం వల్లే రైతులు పంటలు నష్టపోయారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సాగునీటి విషయంలో చేసిన ప్రకటనలు మాటలకే పరిమితమయ్యారని, చుక్క నీరు మండలా నికి రాలేదన్నారు. పంటలు ఎండడానికి తోడు ప్రభుత్వం రైతు బంధు ఇవ్వకపోవడం వల్ల రైతు లు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు. పదేళ్లుగా సుభిక్షంగా ఉన్న రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదటి సారిగా నీటి కరువుతో పంటలు ఎండడం, తాగునీటికి మహిళల నీళ్ల బిందెల ప్రదర్శనలు చేసే రోజొచ్చిందని ఆయన అన్నారు

బంగారం అపహరణ

నయీంనగర్, మార్చి 22 : కేయూ పోలీస్ స్టేషన్ పరిధిలో బంగారం అపహరణ జరిగిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదవనగర్ వద్ద రాత్రి సమయంలో వృద్ధురాలి మెడలో నుంచి గుర్తు తెలియని వ్యక్తి 5.9తులాల బంగారు గొలుసును లాక్కుని పారిపోయినట్లు తెలిపారు. వృద్ధురాలు బందెల రమాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రఘునాథపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి కమల్‌హాసన్

నీటిని సంరక్షించుకోవాలి

- వైద్యాధికారులు శ్రీతేజ
- ఘనంగా ప్రపంచ జల దినోత్సవం

జనగామ చౌరస్తా, మార్చి 22: నీటిని సంరక్షించుకోవడంతోపాటు మితంగా వినియోగించుకోవాలని వైద్యాధికారి డాక్టర్ శ్రీతేజ, సామాజిక ఆరోగ్య అధికారి రెహమాన్ సూచించారు. జనగామ పట్టణంలోని ధర్మకంచ అర్బన్ హెల్త్ సెంటర్‌లో 'ప్రపంచ జల దినోత్సవం'పై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'సమృద్ధి, శాంతి కోసం నీరు' అనే నినాదంతో ఈ ఏడాది ప్రపంచ జల దినోత్సవాన్ని జరుపుకోవాలని ఐక్యరాజ్య సమితి సూచించిందన్నారు. శాంతిని చేకూర్చ గలిగే శక్తి, విధ్వంసాన్ని సృష్టించగలిగే సామర్థ్యం నీటికి ఉంటుందని పేర్కొన్నారు. నీటి కొరత లేదా నీటి కలుషితం జరిగినపుడు సమాజంలో ఉద్రిక్తతలు తలెత్తుతాయని, అందరి నీటి అవసరాలు సమన్వయం చేయడం వల్ల శాంతి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో హెల్త్‌సెంటర్ సిబ్బంది లావణ్య, అనిత, స్వప్న, రాజ్‌కుమార్, అలివేలు మంగ, మణెమ్మ, కవిత, మమత, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టాలి

రఘునాథపల్లి: ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టి పొదుపుగా వాడుకోవాలని మండల వైద్యాధికారి కమల్‌హాసన్ అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో శుక్రవారం ప్రపంచ నీటి సంరక్షణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కమల్‌హాసన్ మాట్లాడుతూ నేటి నుంచి ఈనెల 27వరకు ఉపకేంద్రాల్లో వైద్యసిబ్బంది నీటి ఎద్దడి నివారణ, నీటిపొదుపు, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. సూపర్‌వైజర్ బిక్కునాయక్, సిబ్బంది ఝాన్సీరాణి, సులోచన, హెల్త్ అసిస్టెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి, పాండారి, సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మచారిని సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు, నాయకులు

బ్రహ్మచారికి ఘనంగా సన్మానం

బచ్చన్నపేట, మార్చి 22: సాహితీ రంగంలో డాక్టరేట్ పొందిన రిటైర్డు ఉపాధ్యాయుడు ఉప్ప లోజు బ్రహ్మచారిని శుక్రవారం ఆయన శిష్యులు, 1984-85 పూర్వ విద్యార్థులు సన్మానించారు. అదేవిధంగా మండల కాంగ్రెస్ నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తేలుకంటి మురళి, భాస్కరుని పృథ్వీరాజ్, యాదగిరి, రాజమౌళి, రాములు, సుధాకర్‌రెడ్డి, రవి చంద్ర, వేణుగోపాల్, శ్రీనివాస్, యాదగిరి, వెంకటేశ్, కాంగ్రెస్ నాయకులు నల్లగోని బాలకిషన్, శ్రీనివాస్, కిష్టయ్య, యూసూఫ్, రాజయ్య, బాలమణి, వెంకటేశ్, మహాత్మాచారి, భాస్కరాచారి, ఎల్లయ్య, వెంకట్‌రెడ్డి, రామకృష్ణ, బుచ్చిరాజు, శ్రీనివాస్, ఎల్లారెడ్డి, యాదగిరి, నాగయ్య పాల్గొ న్నారు.



భీమదేవరపల్లి : హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

వీరభద్రస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ. 9లక్షలు

భీమదేవరపల్లి, మార్చి 22 : కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ. 9,54,105 వచ్చినట్లు ఈవో కిషన్‌రావు తెలిపారు. శుక్రవారం హుండీ ఆదాయం లెక్కించారు. కార్యక్రమంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ వరంగల్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, ఎంపీటీసీ యాటపోలు రాజమణి, ఆలయ మాజీ చైర్మన్ పిడిశెట్టి కనుకయ్య, సిద్ధమల్ల కృష్ణ, కొంగొండ సమ్మయ్య, కొక్కరకొండ రాజు, జోడుముంతల రమేశ్, బుర్ర రంజిత్, కొత్తకొండ సరస్వతి సేవా సమితి, హుస్నాబాద్ గోమాత సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి అండగా..

కుమార్తెకు రూ. 50వేల బాండ్ అందించిన స్నేహితులు

మిత్రుడి కుటుంబానికి రూ. 50వేల బాండ్ అందిస్తున్న స్నేహితులు

జనగామరూరల్, మార్చి 22 : నెల రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన బాల్‌నర్సయ్య కుటుంబానికి స్నేహితులు అండగా నిలిచారు. 1984-85లో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు జనగామ మండలం ఓబుల్‌కేశ్వాపూర్ గ్రామానికి చెందిన బాల్‌నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన కుమార్తె పేర రూ.50 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌ను అందించారు. రాబోయే రోజుల్లో కుమార్తె వివాహానికి తమవంతుగా ఆర్థికసాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో స్నేహితులు తేలుకంటి మురళి, బొమ్మెన కేశవర్దన్, తేలుకంటి వేణుగోపాల్, ఉప్పలోజు రవిచంద్ర, పెరుమాళ్ల యాదగిరి, శ్రీనివాస్ భాస్కరుని పృథ్వీరాజ్, కోన రాజమౌళి, బొమ్మెన వెంకటేశ్, కొల్గూరి రాములు, సుధాకర్‌రెడ్డి, మహేందర్, శ్రీను, యాదన్న పాల్గొన్నారు.

ఎల్బీ లో ముగిసిన స్వర్ణోత్సవ క్రీడా పోటీలు

హనుమకొండ చౌరస్తా, మార్చి 22 : లాల్ బహుదూర్ కాలేజీ స్వర్ణోత్సవ క్రీడా పోటీలు ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ, కాలేజీ చైర్మన్ నిరంజన్, సెక్రటరీ రాజేందర్, ట్రెజరర్ ఆనంద్, మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

విజేతలు వీరే..

బాస్కెట్‌బాల్ పురుషులు : జీడీసీ మహబూబాబాద్(ప్రథమ), హనుమకొండ టీం ద్వితీయ, మహిళలు: నిట్(ప్రథమ), కిట్స్, హనుమకొండ(ద్వితీయ), కబడ్డీ పురుషులు: కేడీసీ హనుమకొండ(ప్రథమ), యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్(ద్వితీయ), మహిళలు: కేడీసీ హనుమకొండ(ప్రథమ), యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్(ద్వితీయ). 2.5 పరుగుపందెం పురుషులు: రాజు(కేడీసీ, గోల్డ్‌మెడల్), ప్రవీణ్(యూనివర్సిటీ, బీపీడీ, సిల్వర్‌మెడల్), జలపతి (యూనివర్సిటీ బీపీడీ, బ్రౌంజ్‌మెడల్), మహిళలు: నర్మద(యూనివర్సిటీ బీపీడీ, గోల్డ్‌మెడల్), దివ్య(ఎల్బీ, వరంగల్ సిల్వర్‌మెడల్), దీపిక(యూనివర్సిటీ బీపీడీ, బ్రౌంజ్‌మెడల్), 2.5 కేఎం ఛాంపియన్స్‌గా పురుషులు, మహిళల విభాగంలో కేయూ బీపీడీ నిలిచింది.

బాస్కెట్‌బాల్ విజేత నిట్ క్రీడాకారులతో ఎల్బీ కాలేజీ చైర్మన్

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

జనగామ చౌరస్తా, మార్చి 22: తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2024-25 విద్యా సంవత్సరంలో 6,7,8,9 తరగతుల్లో ప్రవేశం కల్పించడానికి (బ్యాక్ లాగ్ సీట్లు) అర్హులైన విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ వెబ్‌సైట్ ఐడీ TSWREIS.IN ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జనగామ పాఠశాల ప్రిన్సిపాల్ అలగోని నర్సింహులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు(మార్చి 23) ప్రవేశ దరఖాస్తుకు చివరి గడువు అని, ఏప్రిల్ 21న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎంపిక చేసిన కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, మార్చి 22: జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో ఏడాది కాలానికిగాను ఆఫీస్ అసిస్టెంట్/క్లర్క్, రిసెప్షనిస్ట్ కమ్ డేటా ఎంట్రీ ఆపరేటర్, ఆఫీస్ ఫ్యూన్ మూడు రకాల కాంట్రాక్ట్ ఉద్యోగాల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ డీ రవీంద్రశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు నేటి నుంచి 28వ తేదీ సాయంత్రం 5గంటలలోపు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలన్నారు. ఇంటర్వ్యూ, మెరిట్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఉంటుందన్నారు.

విద్యార్థులకు పరామర్శ

జనగామ చౌరస్తా, మార్చి 22: మండలంలోని పెంబర్తి టీఎస్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల(నర్మెట)లో గురువారం రాత్రి ఫుడ్ పాయిజన్ కారణంగా అస్వస్థతకు గురై పసరమడ్ల ఎంసీహెచ్ దవాఖానలో చికిత్సపొందుతున్న ఐదుగురు విద్యార్థులను శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు పరామర్శించారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, మాజీ చైర్మన్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, నర్మెట ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జిల్లా నాయకులు గద్దల నర్సింగరావు, చింతకింది సురేశ్, మల్లిగారి రాజు, గుర్రం నాగరాజు, గడ్డపురం శశిరత్ విద్యార్థులకు పండ్లు, బ్రెడ్లు, కొబ్బరి నీళ్లు అందజేసి మనోధైర్యం కల్పించారు.

విద్యార్థులను పరామర్శిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, గాడిపెల్లి ప్రేమలతారెడ్డి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, ADELLY SURESH, S/o. ADELLY SANJEEVAIAH (Old Name), R/o. H.No. 1-02, Regonda Village & Mandal, Jayashankar Bhupalpally Dist.- 506348, T.S., India, have Changed My Name from ADELLY SURESH to ADELLY SURESH REDDY, S/O. ADELLY SANJEEVAREDDY (New Name), in all my Records. NTW-00

CHANGE OF NAME

I, ADELLY SANJEEVAIAH, S/o. ADELLY NARSIMHA REDDY (Old Name), R/o. H.No. 1-02, Regonda Village & Mandal, Jayashankar Bhupalpally Dist.- 506348, T.S., India. have Changed My name from: ADELLY SANJEEVAIAH to ADELLY SANJEEVA REDDY, S/O. ADELLY NARSIMHA REDDY (New Name), in all my Records. NTW-00

CHANGE OF NAME

I, ZUBEIDA BEGUM, W/O. MOHAMMAD KHAJA MOINUDDIN, R/o. H.No. 20-11-161, Hussenialam, Middile Fort, Warangal, T.S.- 506002, India. have Changed My Name to ZUBEDA BEGUM and solemnly declare. NTW-00

WANTED

jobs Apply Now!

HNK లగ్జరీ ఎంటర్ ప్రైజెస్ వెయ్యి స్తంభాల గుడి ప్రక్కన Air Coolor & ఫర్నిచర్ షాపులో పని చేయడానికి సెల్స్ గర్ల్స్, సెల్స్ బాయ్స్, సూపర్ వైజర్, హెల్పర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర:9347881523. NTW-321500

ఉచిత వైద్య శిబిరం

మార్చి 22, 23 శుక్ర, శనివారం ఉచితంగా డెంటల్ OP చూడబడును. ఉచితంగా డెంటల్ మందులు ఇవ్వబడును. యోగనంద హాస్పిటల్, DLR గార్డెన్ ప్రక్కన, ములుగు. సెల్: 7901234546. NTW-322934

HMDA & RERA PLOTS

3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ॥ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456. NT-320386

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

పోషకాహారంపై అవగాహన కలిగి ఉండాలి

ఆర్డీవో డీఎస్ వెంకన్న

స్టేషన్‌ఘన్‌పూర్‌లో మాట్లాడుతున్న ఆర్డీవో వెంకన్న

దేవరుప్పులలో గర్భిణులకు సీమంతాలు చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 22: పోషకాహారంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆర్డీవో డీఎస్ వెంకన్న అన్నారు. శుక్రవారం పోషణ పక్షోత్సవాల్లో భాగంగా స్టేషన్ ఘన్‌పూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణులు, బాలింతలతో సీడీపీవో ఫ్లోరెన్స్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంకన్న, డాక్టర్ సంధ్య మాట్లాడుతూ ఇంటిలోని మహిళ ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి మహిళ పోషకాహారం తీసుకోవాల న్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ డీ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు, వీవో అధ్యక్షులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రతి శిశువుకూ ముర్రు పాలు తాగించాలి

పాలకుర్తి : పుట్టిన గంటలోపు ప్రతి శిశువుకూ ముర్రు పాలు తాగించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు తహెరాబేగం, బీ మల్లేశ్వరి సూచించారు. పోషణ పక్షోత్సవాలను పురస్కరించు కొని శుక్రవారం పాలకుర్తి(1), తొర్రూరు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి పాలతో బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. చిరుధాన్యాలతో తల్లులు, పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని పేర్కొ న్నారు. ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు తప్పనిసరిగా తినాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు ఆకుల గీతారాణి, నిర్మల, సుజాత, యాకలక్ష్మి , రాజేశ్వరి, శోభ, అనసూయ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

నర్మెట : పోషక విలువలున్న పౌష్టికాహారం తీసుకుంటే చిన్నారులు, గర్భిణులు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీవో ఖాజసయీముద్దీన్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరు నెలలు నిండిన బాలబాలికలకు అన్నప్రాసన చేయించారు. గర్భిణులకు సీమంతం, చిన్నా రులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం పోషకాహారంపై ఐసీడీఎస్ అధికారులు అవగా హన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సునీతాదేవి, సుమతి, అంగన్‌వాడీ టీచర్లు, ఎంపీవో అరవింద్ తదితరులు పాల్గొన్నారు.